KR TV క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...
మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# బిజెపి పార్టీ నాయకుల నిరసన




ఇనుగుర్తి, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కార్యకర్తలపై పోలీసుల అనుచిత దాడులను, అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఇనుగుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన బిజెపి పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామారెడ్డి లో జరిగిన సంఘటనను సాకుగా చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో బీజేపీ కార్యకర్తల పై దాడులు చేస్తూ అక్రమ అరెస్టుకు పాల్పడుతున్నారని ఈ దాడులను ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరిపోయే దీపం వంటిదని, అధికారం శాశ్వతం అనుకొని బిజెపి పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా చర్యలను మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షులు దుంపల సందీప్, జిల్లా సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలేపల్లి వెంకటేశ్వర్లు, మండల సెక్రెటరీ వల్లంల రాజేందర్, బోలగాని అనిల్, దాసరి అజయ్, మునిగంటి యాకయ్య, సంతోష్, నరసయ్య వెంకన్న, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు

### 15వ వార్డు సభ్యుడు నగవత్ కిరణ్ చొరవ



ములుగు, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏటూరునాగారం మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ అంతరాయం సమస్యకు పరిష్కారం లభించింది. 15వ వార్డు సభ్యుడు నగవత్ కిరణ్ చొరవతో లోపం వచ్చిన కరెంటు ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న వార్డు సభ్యుడు వెంటనే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. అనంతరం సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు పూర్తి చేయడంతో విద్యుత్ సరఫరా మళ్లీ సాధారణ స్థితికి వచ్చింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వార్డు సభ్యుడు నగవత్ కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై తక్షణ స్పందన చూపి పరిష్కారం కల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభం

### -స్వామివారి సన్నిధిలో ద్రవిడ ప్రబంధ పారాయణం





గీసుకొండ, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కొమ్మాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారికి సంబంధించిన వార్షిక అధ్యయనోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజు స్వామివారి సన్నిధిలో ద్రవిడ ప్రబంధ పారాయణం మంగళవాయిద్యాల నడుమ ఆరంభమైంది. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో ప్రముఖ స్థానాన్ని కలిగిన ఆళ్వార్ల దివ్య కీర్తనల సమాహారమైన నాలాయిర దివ్య ప్రబంధంను అధ్యాపక స్వాములు నియమ నిష్ఠలతో పారాయణం చేశారు. ఈ పారాయణం ద్వారా వేద సారాన్ని సులభ భాషలో భక్తులకు అందించడం ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. అధ్యయనోత్సవాలు అనేక రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, స్వామివారి సేవలు నిర్వహించబడుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దివ్యప్రబంధ పారాయణాన్ని శ్రద్ధగా వినుతూ ఆధ్యాత్మికానందాన్ని పొందుతున్నారు. ఆలయ అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్థిక సహాయం చేసిన మాజీ కార్పొరేటర్




ఆల్విన్ కాలనీ, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): శంషిగూడ డివిజన్ పరిధిలోని శంషిగూడకు చెందిన నిరుడు శ్రీనివాస్(58) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం తో. విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహానికి పూలమాల వేసి అంతిమ నివాళులు అర్పించడం జరిగింది. గోపాల్, జోగిపేట్ భాస్కర్, పోశెట్టిగౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, శ్యామ్, నరసింహ తదితరులు ఉన్నారు.

# గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి





ములుగు, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ గోదావరి పుష్కరాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీర ప్రాంత జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాలకు సంబంధించి పూర్తి స్థాయి నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వైద్య శిబిరాలు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. అలాగే మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్న పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లపై కూడా సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మంగపేట, ముళ్ళకట్ట, రామన్నగూడెం, అంకన్నగూడెం ప్రాంతాలలో మొత్తం నాలుగు పుష్కర ఘాట్లను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రతి ఘాట్ వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేర్చుకున్నదాన్ని గ్రామాభివృద్ధిగా మార్చినప్పుడే నాయకత్వం సార్థకం-ఎంపీడీఓ వి. క్రిష్ణవేణి



గీసుకొండ, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ పాలనలో సమర్థంగా పనిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గీసుకొండ ఎంపీడీఓ వి. క్రిష్ణవేణి సూచించారు. గీసుకొండ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెండవ విడత వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమన్నారు. గ్రామ పంచాయతీ చట్టాలు, నిధుల వినియోగం, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొత్తం 10 గ్రామాలకు చెందిన 94 మంది వార్డు సభ్యులకు ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, సూపరింటెండెంట్ కమలాకర్, టి.ఓ.టి లు శంకర్ రావు, శ్రీధర్, సందీప్, రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ షాజహాన్, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 25 ఫిబ్రవరి 2026 నుండి ప్రారంభం



నెల్లికుదురు, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 16వరకు జరుగుతాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ప్రిన్సిపాల్ ఆరికూటి శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెల్లికుదురు మోడల్ స్కూల్, నర్సింహులపేట మోడల్ స్కూల్, కేజీబీవీ ల నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 300, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 348 మొత్తం 648 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షల నిర్వహణను సజావుగా, ప్రశాంత వాతావరణంలో చేపట్టేందుకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఉదయం 8 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 8:30 గంటల నుండి పరీక్ష హాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా రైతుల ధర్నా

### చెరువు కట్ట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### తాసిల్దార్.కువినతి పత్రం



నర్సింహులపేట, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండలంలోని వంతడపల గ్రామ శివారు ప్రభుత్వ చెరువును ధ్వంసం చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మండలంలోని జగ్గు తండాకు చెందిన బానోత్ భాస్కర్,బానోతు ప్రశాంత్ లు ఎవరు లేని సమయంలో చెరువు కట్టను ధ్వంసం చేశారని కోనేండ్లుగా చెరువుపై ఆధారపడి 20 మంది రైతులం వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని తెలిపారు.గతంలో కూడా మట్టిని అక్రమంగా తరలించగా రెవిన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# కొమ్మాల లక్ష్మీనరసింహస్వామికి ప్రభ బండి ఏర్పాట్లు ముమ్మరం




గీసుకొండ, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): శ్రీ విశ్వావసు నామ సంవత్సర బ్రహ్మోత్సవాలు, జాతర మహోత్సవాలు ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఫిబ్రవరి 23 రాత్రి 8 గంటలకు అధ్యయనోత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతుండగా, మార్చి 3న జాతర బండ్లు తిరుగుట ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. జాతర శోభను మరింత పెంచేందుకు అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సౌజన్యంతో సుమారు 54 అడుగుల ఎత్తులో ప్రభ బండి నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా నాయకుల సమక్షంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. గ్రామ సర్పంచులు, నాయకులు, యువత, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని పనులను పూర్తి చేస్తున్నారు. వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ మహోత్సవాలు భక్తి ప్రపత్తులతో, శాంతియుతంగా విజయవంతం కావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు

# జనావాసాల దగ్గర..ఔషధ బిల్లలు దగ్ధం



నర్సింహులపేట, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండలంలోని జయపురం గ్రామ శివారు డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ లో భారీగా ఔషధ బిల్లలను కాల్చి బూడిద చేసిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గుట్టలుగా పోసి దగ్ధం చేస్తున్నారు. కాలపరిమితి ముగిసిన బిల్లలుగా కనపడుచున్నవి ఔషధాలను శాస్త్రీయ పద్ధతిలో మరియు సంబంధిత కంపెనీలకు తిరిగి పంపించాల్సి ఉంటుంది.అలా చేయకుండా ఇష్టా రీతిన జనావాసాల దగ్గర్లో పడేయడం వల్ల పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోసారి కాలం చెల్లిన ఔషధ బిల్లలను ఇలా చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.దీనిపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి మెడికల్ ఆఫీసర్ కవితను వివరణ కోరగా .. మా దృష్టికి వచ్చిందని అవి ప్రభుత్వ ఔషధ మందులు కాదని నిర్ధారించామన్నారు.

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దుండిగల్ సర్కిల్, బహదూర్‌పల్లి 294వ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం మహా జాతర మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,అక్కినబోయిన కొమురయ్య యాదవ్, అక్కినబోయిన కుమార్ యాదవ్ , ఎల్లుగారి సత్యనారాయణ, రంగయ్య, రాహుల్ దుడ్డు, నర్సింగ్ రావు పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

